

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 18-07-2026 | సంపుటి - 29 | సంచిక - 56 | రూ : 4 | పేజీలు: 8




## భూ అక్రమాలపై సెట్

- ధరణి ప్రారంభం నుంచి ఇప్పటివరకు జరిగిన అవకతవకలపై విచారణ
- 10వేలకు పైగా అనుమానాస్పద లావాదేవీలున్నట్లు ఇప్పటికే గుర్తింపు
- వర్షా భావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా కార్యాచరణ
- అన్ని జిల్లాల్లో అత్యవసర సమీక్షలు|
- ఆరుతడి పంటలు సాగుచేయాలని రైతులకు సూచన
- ఎల్‌నినో పరిస్థితులను వివరిస్తూ కేంద్రానికి లేఖ రాయాలని తీర్మానం.. ఆర్థిక సాయానికి విజ్ఞప్తి
- టెండర్లపై ఏకీకృత విధివిధానాల రూపకల్పనకు ఉన్నత స్థాయి కమిటీ
- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు

హైదరాబాద్ : ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన 2020 అక్టోబరు 29 నుంచి ఇప్పటి తరువాయి 2లో

# తెలంగాణ అభివృద్ధికి 'బుల్లెట్' వేగం

## రాష్ట్రంలోనే 512 కిలో మీటర్ల హైస్పీడు రైలు ట్రాక్

- 3 కారిడార్ల ఎలైన్‌మెంట్‌కు క్యాబినెట్ ఆమోదం
- శంషాబాద్‌లో ప్రధాన స్టేషన్, డిపో.. మొత్తం 400 ఎకరాల్లో హబ్‌కు గ్రీన్‌సిగ్నల్
- వికారాబాద్ సమీపంలో 4.6 కి.మీ. సొరంగ మార్గం



**హైదరాబాద్, 17 జూలై :** తెలంగాణను దేశంలోని హైస్పీడ్ రైలు నెట్‌వర్క్‌కు అనుసంధానించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ప్రతిపాదిత హైదరాబాద్‌పుణెముంబయి, హైదరాబాద్‌బెంగళూరు, హైదరాబాద్‌చెన్నై ఈ మూడు హైస్పీడ్ రైలు కారిడార్ల ఎలైన్‌మెంట్, స్టేషన్‌లు, డిపోలకు సంబంధించి సవరించిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రిమండలి శుక్రవారం ఆమోదం తెలిపింది. శంషాబాద్ సమీపంలో ప్రధాన రైలు స్టేషన్, డిపో కోసం 400 ఎకరాల భూమిని కేటాయించాలని నిర్ణయించింది. హైస్పీడ్ రైలు కారిడార్లకు అనుగుణంగా తుది ఎలైన్‌మెంట్‌ను హెచ్ఎండీఏ, ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌లలో చేర్చాలని స్పష్టం చేసింది. భూసేకరణ, యుటిలిటీల మార్పిడి, వివిధ శాఖల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మూడు హైస్పీడ్ రైలు కారిడార్ల ఎలైన్‌మెంట్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ తరువాయి 2లో

## ఉద్యోగులకు ఆరోగ్య భరోసా

- 29.80 లక్షల మంది కుటుంబ సభ్యులకు వర్తింపు
- 886 ప్రయివేటు ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యం
- సీజీహెచ్ఎస్ ప్యాకేజీల కింద 1,816 రకాల చికిత్సలు :ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఇది మైలురాయి : దామోదర రాజనర్సింహ
- ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం ప్రారంభం
- జేఏసీ నేతలకు డిజిటల్‌ఆరోగ్య కార్డుల అందజేత

2లో





### రియల్ ఎస్టేట్‌లో కొత్త ట్రెండ్..
## పెట్టుబడి ఆస్తిగా ఎకోరిసార్టులు!

- వెల్ నెస్ టూరిజం, సుస్థిర ప్రయాణాలకు పెరుగుతున్న డిమాండ్
- నిరంతర ఆదాయంతో పాటు భూమి విలువ పెరుగుదల ప్రధాన ఆకర్షణ
- డెవలపర్లు, పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్న కొత్త ధోరణి
- యోగా, ఆయుర్వేదంతో భారత్‌కు ఈ రంగంలో ప్రత్యేక అవకాశాలు

భారత రియల్ ఎస్టేట్ రంగంలో ఒక కొత్త ధోరణి వేగంగా విస్తరిస్తోంది. కేవలం ఆతిథ్య వ్యాపారంగా కాకుండా, ఎకో రిసార్టులు ఇప్పుడు ఒక ప్రత్యేక పెట్టుబడి తరువాయి 2లో

### ఏపీలో పెరుగుతున్న కరోనా..
## అలర్ట్ అయిన ప్రభుత్వం

- దేశ వ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసులు
- ఏపీలో ఇప్పటి వరకు 13కి పైగా కేసుల నమోదు
- ఇప్పటికే నలుగురు కోవిడ్ పేషెంట్ల మృతి



దేశంలో మరోసారి కరోనా కేసులు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. దేశ వ్యాప్తంగా జులై 1 నుంచి 340కి పైగా కేసులు నమోదయ్యాయి. ఏపీలో కూడా కేసుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. తరువాయి 2లో



### అంతరిక్షంలోకి మోదీ చేతిరాత..
## విక్రమ్-1 మిషన్‌లో 'వందేమాతరం' సందేశం

- విక్రమ్-1తో మోదీ పోస్టుకార్డు ప్రయాణం
- 'వందేమాతరం' మోదీ చేతిరాత సందేశం
- జులై 18న విక్రమ్-1 ప్రయోగం
- తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్
- 'మిషన్ ఆగమన్'లో ప్రత్యేక జ్ఞాపికలు
- శ్రీహరికోట నుంచి ప్రయోగం

2లో

### అధ్యాపకుల భర్తీలో
## అవకతవకలు సహించం
### మంత్రి లోకేశ్ హెచ్చరిక



- యూనివర్సిటీల్లో అధ్యాపకుల భర్తీ పారదర్శకంగా చేపట్టాలని ఆదేశం
- అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- పరిశ్రమలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాభివృద్ధికి చర్యలు
- కెరీర్ గైడెన్స్ కోసం 'నైపుణ్యం' పోర్టల్ ఏర్పాటుకు సన్నాహాలు
- ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ప్లేస్‌మెంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచన

2లో

## తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని



- హర్యానాలో తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలుకు పచ్చజెండా ఊపిన ప్రధాని
- జింద్-సోనిపట్ మధ్య పరుగులు పెట్టనున్న హైడ్రోజన్ రైలు
- హర్యానాలో రూ.12,470 కోట్లకు పైగా విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం
- ఢిల్లీ-కత్రా మధ్య ప్రయాణ సమయాన్ని 14 నుంచి 6 గంటలకు తగ్గించనున్న కొత్త ఎక్స్‌ప్రెస్‌వే
- కురుక్షేత్రలో ఎలివేటెడ్ రైల్వే ట్రాక్, కొత్త మెడికల్ కాలేజీలను జాతికి అంకితం

(మొదటిపేజీ తరువాయి)
హైదరాబాద్: తెలంగాణను దేశంలోని హైస్పీడ్ రైలు నెట్‌వర్క్‌కు అనుసంధానించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ప్రతిపాదిత హైదరాబాద్ పుణె ముంబయి, హైదరాబాద్ బెంగళూరు, హైదరాబాద్‌చెన్నై ఈ మూడు హైస్పీడ్ రైలు కారిడార్ల ఎలైన్‌మెంట్, స్టేషన్లు, డిపోలకు సంబంధించి సవరించిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రిమండలి శుక్రవారం ఆమోదం తెలిపింది. శంషాబాద్ సమీపంలో ప్రధాన రైలు స్టేషన్, డిపో కోసం 400 ఎకరాల భూమిని కేటాయించాలని నిర్ణయించింది. హైస్పీడ్ రైలు కారిడార్లకు అనుగుణంగా తుది ఎలైన్‌మెంట్‌ను హెచ్‌ఎండీఏ, ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌లలో చేర్చాలని స్పష్టం చేసింది. భూసేకరణ, యుటిలిటీల మార్పిడి, వివిధ శాఖల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మూడు హైస్పీడ్ రైలు కారిడార్ల ఎలైన్‌మెంట్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్)కు పంపించనుంది. తుది ఆమోదం, ఎలైన్‌మెంట్, స్టేషన్ల స్థానాలను అది ఖరారు చేయాల్సి ఉంది.

**కీలకంగా తెలంగాణ..**

# తెలంగాణ అభివృద్ధికి 'బుల్లెట్' వేగం

కేంద్ర ప్రభుత్వం 2026 బడ్జెట్‌లో దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ (బుల్లెట్)రైలు కారిడార్ ప్రాజెక్టులను ప్రకటించగా ఇందులో 3 హైదరాబాద్ కేంద్రంగా ఉన్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల పరిధిలో నిర్మాణం కానున్నాయి. తెలంగాణ వాటా కీలకం కానుంది. ఆయా రాష్ట్రాలన్నింటిలో కలిపి మూడు ప్రాజెక్టుల మొత్తం దూరం 2,028 కి.మీ. కాగా ఇందులో తెలంగాణలోనే 512 కి.మీ. మేర హైస్పీడ్ ట్రాక్ రానుంది. హైదరాబాద్‌చెన్నై ప్రాజెక్టును ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్ తొలుత నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం మీదుగా ప్రతిపాదించగా రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు.. ఫ్యూచర్‌సిటీ, నాగార్జునసాగర్ వైపు ఎలైన్‌మెంట్‌ను మార్చారు. హైదరాబాద్‌బెంగళూరు మార్గం తొలుత మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్ వైపు ఉండగా రాష్ట్ర ప్రభుత్వం కోరడంతో ఫ్యూచర్‌సిటీ, మన్ననూరు, సోమశిల వైపు ఎలైన్‌మెంట్‌ను మార్చారు. హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల ఎలైన్‌మెంట్, విశేషాలతో రవాణా, ఆర్‌అండ్‌బీశాఖ స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్ క్యాబినెట్‌కు శుక్రవారం ఉదయం నివేదిక అందించారు.

# ఏపీలో పెరుగుతున్న కరోనా.. అలర్ట్ అయిన ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)
గడిచిన 20 రోజుల్లోనే రాష్ట్రంలో 13కి పైగా కేసులు నమోదయ్యాయి. కడప జిల్లాలో అత్యధికంగా 8 కేసులు నమోదు కాగా, గుంటూరులో 3, విశాఖలో 1, కాకినాడలో 1 కేసు నమోదైంది. మహమ్మారి కారణంగా ఇప్పటికే రాష్ట్రంలో నలుగురు మృతి చెందారు. హోం ఐసోలేషన్‌లో మరో ముగ్గురు ఉన్నారు. ఆసుపత్రిలో ఇద్దరు కోవిడ్ పేషెంట్లకు చికిత్స అందుతోంది. కృష్ణా జిల్లాకు చెందిన మరో మహిళ కరోనా బారిన పడగా ఆమెకు ఎయిమ్స్‌లో చికిత్స అందిస్తున్నారు. జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం కరోనా బారినపడిన పేషెంట్ల శాంపిల్స్‌ను పూణేలోని ల్యాబ్‌కు పంపించారు. కేసులు ఎక్కువగా వస్తుండటంతో ప్రభుత్వం అలర్ట్ అయింది. అధికారులను అప్రమత్తం చేసింది. ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, టెస్టులు అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. కరోనా కేసులపై నేడు మధ్యాహ్నం తర్వాత ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించే అవకాశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించాలని, గుంపులు కట్టకుండా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కరోనా నివారణ చర్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.

# ఉద్యోగులకు ఆరోగ్య భరోసా

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా, నమ్మకం కలిగిస్తూ, ఎలాంటి భయాందోళనలు లేని ఆరోగ్య భద్రతా వ్యవస్థను అందించాలనే సదుద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైతే వైద్య ఖర్చుల కోసం అప్పులపాలై, వాటిని తీర్చలేక సతమతమవుతున్న దుస్థితిని గమనించామని చెప్పారు. ఈ పరిస్థితిని మార్చి, వారికి సంపూర్ణ నగదు రహిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మతో కలిసి ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఉద్యోగ జేఏసీ నేతలకు డిజిటల్ ఆరోగ్య కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ పథకమే నిదర్శనమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మానవీయ కోణంతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వ కుటుంబ సభ్యులేననీ, వారి సంక్షేమం, ఆరోగ్య భద్రతను చూడాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. సుమారు ఎనిమిది లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతోపాటు వారిపై ఆధారపడిన 29.80 లక్షల మంది కుటుంబ సభ్యులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రయివేట్ నెట్‌వర్క్ ఆస్పత్రుల ద్వారా ఉద్యోగులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా నగదు రహిత వైద్య సేవలు పొందవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్‌ఎస్) ప్యాకేజీ రేట్లకు అనుగుణంగా 1,816 రకాల వైద్య, శస్త్రచికిత్సలను ఈ పథకం కవర్ చేస్తుందని చెప్పారు. ఈ పథకం పారదర్శకంగా, సజావుగా సాగేందుకు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమాన భాగస్వామ్యంతో ఉద్యోగుల ఆరోగ్య పథకం 'ట్రస్ట్'ను ఏర్పాటు చేశామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు ఆరోగ్య భద్రత కోసం సకల జనుల సమ్మెతో సహా ఎన్నో పోరాటాలు చేసినా ఫలితం శూన్యమని విమర్శించారు. పదేండ్లపాటు ఉద్యోగుల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసిందన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన దాదాపు రూ.10 వేల కోట్ల పెండింగ్ బిల్లులను తమ ప్రభుత్వం మానవీయ కోణంలో మంజూరు చేస్తోందని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.ఐదు లక్షల నుంచి

# రియల్ ఎస్టేట్‌లో కొత్త ట్రెండ్.. పెట్టుబడి ఆస్తిగా ఎకో-రిసార్టులు!

(మొదటిపేజీ తరువాయి)
విభాగంగా గుర్తింపు పొందుతున్నాయి. వెల్ నెస్ టూరిజంపై ఆసక్తి పెరగడం, నిరంతర ఆదాయంతో పాటు భూమి విలువ కూడా వృద్ధి చెందడం వంటివి పెట్టుబడిదారులను, డెవలపర్లను ఈవైపు ఆకర్షిస్తున్నాయి. గతంలో సీజనల్ వ్యాపారాలుగా పరిగణించిన ఈ రిసార్టులు, ఇప్పుడు వృత్తిపరమైన నిర్వహణతోస్థిరమైన ఆదాయాన్ని అందిస్తున్నాయి. సంప్రదాయ విలాసాల కన్నా ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ప్రకృతికి దగ్గరగా గడిపే అనుభవాలకు నేటి తరం వినియోగదారులు ప్రాధాన్యం ఇస్తున్నారు. యోగా, ఆయుర్వేదం వంటి అంశాలలో భారత్‌కు ఉన్న ప్రత్యేకత ఈ రంగానికి మరింత ఊతమిస్తోంది. 2025 నాటికి ప్రపంచ వెల్ నెస్ టూరిజం మార్కెట్ సుమారు 990 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఈ డిమాండ్‌కు అనుగుణంగా ఎకోరిసార్టులు వెల్ నెస్ రిట్రీట్లు, ఆర్గానిక్ ఫుడ్, ఫారెస్ట్ యాక్టివిటీస్, డిజిటల్ డిటాక్స్ వంటి ప్రత్యేక సేవలను అందిస్తున్నాయి. సౌరశక్తి, వర్షపు నీటి సంరక్షణ వంటి సుస్థిర పద్ధతుల వల్ల నిర్వహణ ఖర్చులు కూడా తగ్గుతాయి. తాజాగా 'ది హిందూ' పత్రిక తన కథనంలో పేర్కొన్న ప్రకారం, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్న కొద్దీ ఎకోరిసార్టులు స్థిరమైన ఆదాయం, మూలధన వృద్ధిని అందించే ఆస్తులుగా మారుతున్నాయి. ఇటీవల బెంగళూరు సమీపంలో హిమాలియా ప్రైమ్ అసెట్స్ ఒక ఎకోరిసార్టును కొనుగోలు చేయడం, ఈ రంగంపై సంస్థాగత పెట్టుబడిదారులకు పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనం. నిపుణుల అంచనా ప్రకారం, నిరంతర ఆదాయం, పర్యావరణ అనుకూల లక్ష్యాలు వంటి అంశాలు ఎకోరిసార్టులను ఆకర్షణీయమైన పెట్టుబడి మార్గంగా నిలుపుతున్నాయి. భవిష్యత్తులో భారత రియల్ ఎస్టేట్ రంగంలో ఇవి కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.

# అంతరిక్షంలోకి మోదీ చేతిరాత.. విక్రమ్1 మిషన్‌లో 'వందేమాతర' సందేశం

భారత అంతరిక్ష ప్రయాణంలో మరో భావోద్వేగ క్షణం చోటు చేసుకోనుంది. ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా చేతితో రాసిన 'వందేమాతరం' సందేశం ఇప్పుడు అంతరిక్షంలోకి వెళ్లబోతోంది. హైదరాబాద్‌కు చెందిన ప్రైవేటు స్పేస్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన విక్రమ్1 టెస్ట్ ఫ్లైట్ 1 మిషన్‌తో ఈ ప్రత్యేక పోస్టుకార్డు ప్రయాణించనుంది. రేపు ఈ ప్రయోగం జరగనుంది. స్కైరూట్ తెలిపిన వివరాల ప్రకారం.. మోదీ రాసిన పోస్టుకార్డుతో పాటు సంస్థ ఉద్యోగులు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రేయోభిలాషులు చేతితో రాసిన సందేశాలను కూడా రాకెట్‌లో పంపనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి 'మిషన్ ఆగమన్' అని పేరు పెట్టారు. భారత ప్రైవేటు అంతరిక్ష రంగానికి లభిస్తున్న మద్దతుకు ఇవి ప్రతీకగా నిలుస్తాయని సంస్థ వెల్లడించింది. స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన తొలి ఆర్బిటల్ లాంచ్ వెహికల్ విక్రమ్1. దీని ద్వారా స్వదేశీ సాంకేతిక సామర్థ్యాన్ని నిరూపించడంతో పాటు వాణిజ్య అంతరిక్ష రంగంలో భారత్‌కు మరింత గుర్తింపు తీసుకురావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. భారత భూభాగం నుంచి వెళ్లనున్న తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌గా కూడా ఇది చరిత్ర సృష్టించనుంది. ఈ రాకెట్‌లో జ్ఞాపికలతో పాటు పలు సాంకేతిక ప్రదర్శన పేలోడ్‌లను కూడా పంపుతున్నారు. గ్రాహ్ స్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్డ్, స్కైరూట్ రూపొందించిన స్కోప్ పేలోడ్‌లు ఇందులో ఉన్నాయి. అలాగే కాస్మిక్ బ్లూమ్ పేరుతో రూపొందించిన కళాఖండం, మైక్రో ఆర్ట్ పేలోడ్‌ను కూడా అంతరిక్షంలోకి తీసుకెళుతున్నారు. జులై 18న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం తొలి ప్రయోగ వేదిక నుంచి విక్రమ్1 ప్రయోగం జరగనుంది. ఈ ప్రయోగానికి అవసరమైన గగనతల, సముద్ర అనుమతులు ఇప్పటికే లభించినట్లు స్కైరూట్ వెల్లడించింది.

# అధ్యాపకుల భర్తీలో అవకతవకలు సహించం

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని, ఏ చిన్న ఉల్లంఘన జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ పోస్టుల భర్తీలో విశ్వవిద్యాలయాలు, వైస్ ఛాన్సలర్లు పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టుల కోసం మొత్తం 1,90,509 దరఖాస్తులు రాగా, వాటిలో 1,51,836 అర్హమైనవిగా తేల్చినట్లు అధికారులు మంత్రికి వివరించారు. అర్హతలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని ఈ నెల 21వ తేదీ వరకు స్వీకరించి, 27వ తేదీన అర్హుల తుది జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఇంటర్వ్యూల ప్రక్రియను కూడా ఎటువంటి ఆరోపణలకు తావులేకుండా నిర్వహించాలని లోకేశ్ ఆదేశించారు. ప్రైవేటు యూనివర్సిటీల అనుమతుల విషయంలో యూజీసీ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన సెట్ల నిర్వహణను వేగవంతం చేసి, సకాలంలో అడ్మిషన్లు పూర్తి చేయాలని సూచించారు.

*** యువత నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి**

అనంతరం నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షించిన మంత్రి, ఇప్పటివరకు నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1.37 లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. యువతకు మరింత సౌలభ్యంగా ఉండేలా జాబ్ మేళాలను కొనసాగించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి ఐటీఐని ఏదో ఒక పరిశ్రమతో అనుసంధానించి, స్కిల్ గ్యాప్‌ను భర్తీ చేయాలని ఆదేశించారు. రాష్ట్రానికి కొత్తగా రాబోయే పరిశ్రమలకు అవసరమైన వర్క్ ఫోర్స్‌ను సిద్ధం చేసేందుకు నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని, ఇందుకుగాను 81 ఇండస్ట్రీ అకాడెమియా భాగస్వామ్యాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. ఇంటర్మీడియట్ తర్వాత విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందించేలా 'నైపుణ్యం పోర్టల్'ను తీర్చిదిద్ది, వచ్చే నెలలో ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. ఈ పోర్టల్ ద్వారా విద్యార్థులకు మొదటి సంవత్సరం నుంచే ఉద్యోగావకాశాలు, అవసరమైన నైపుణ్యాలపై సమాచారం అందుతుందని అధికారులు వివరించారు. ప్రతి విద్యార్థికి ఆన్‌లైన్‌లో స్కిల్ పాస్‌పోర్టు అందించడంతో పాటు, రాష్ట్రంలోని 169 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్లేస్‌మెంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని లోకేశ్ సూచించారు. ఫలితాల సాధనే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యా కమిషనర్ నారాయణ భరత్ గుప్తా,

# ఉద్యోగులకు ఆరోగ్య భరోసా

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా, నమ్మకం కలిగిస్తూ, ఎలాంటి భయాందోళనలు లేని ఆరోగ్య భద్రతా వ్యవస్థను అందించాలనే సదుద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైతే వైద్య ఖర్చుల కోసం అప్పులపాలై, వాటిని తీర్చలేక సతమతమవుతున్న దుస్థితిని గమనించామని చెప్పారు. ఈ పరిస్థితిని మార్చి, వారికి సంపూర్ణ నగదు రహిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మతో కలిసి ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకాన్ని భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఉద్యోగ జేఏసీ నేతలకు డిజిటల్ ఆరోగ్య కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ పథకమే నిదర్శనమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మానవీయ కోణంతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వ కుటుంబ సభ్యులేననీ, వారి సంక్షేమం, ఆరోగ్య భద్రతను చూడాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. సుమారు ఎనిమిది లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతోపాటు వారిపై ఆధారపడిన 29.80 లక్షల మంది కుటుంబ సభ్యులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రయివేట్ నెట్‌వర్క్ ఆస్పత్రుల ద్వారా ఉద్యోగులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా నగదు రహిత వైద్య సేవలు పొందవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్‌ఎస్) ప్యాకేజీ రేట్లకు అనుగుణంగా 1,816 రకాల వైద్య, శస్త్రచికిత్సలను ఈ పథకం కవర్ చేస్తుందని చెప్పారు. ఈ పథకం పారదర్శకంగా, సజావుగా సాగేందుకు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమాన భాగస్వామ్యంతో ఉద్యోగుల ఆరోగ్య పథకం 'ట్రస్ట్'ను ఏర్పాటు చేశామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు ఆరోగ్య భద్రత కోసం సకల జనుల సమ్మెతో సహా ఎన్నో పోరాటాలు చేసినా ఫలితం శూన్యమని విమర్శించారు. పదేండ్లపాటు ఉద్యోగుల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసిందన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన దాదాపు రూ.10 వేల కోట్ల పెండింగ్ బిల్లులను తమ ప్రభుత్వం మానవీయ కోణంలో మంజూరు చేస్తోందని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.ఐదు లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని అన్నారు. అర్హులైన 1.06 కోట్ల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని గుర్తుచేశారు.

# తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని

స్వచ్ఛ ఇంధన రవాణా రంగంలో భారతీయ రైల్వే చారిత్రక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ రైలు, తన ప్రయాణానికి అవసరమైన విద్యుత్‌ను హైడ్రోజన్‌ను ఉపయోగించి స్వయంగా ఉత్పత్తి చేసుకుంటుంది. కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుంది. ఈ 10 కోచ్‌ల రైలు హర్యానాలోని జింద్, సోనిపట్ మధ్య 90 కిలోమీటర్ల దూరాన్ని కేవలం రెండు గంటల్లో పూర్తి చేస్తుంది. 3,200 హార్స్‌పవర్ సామర్థ్యంతో పనిచేసే ఈ రైలు, ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన హైడ్రోజన్ రైళ్లలో ఒకటిగా నిలిచింది. ఈ ఘనతతో హైడ్రోజన్ రైళ్లను నడుపుతున్న అతికొద్ది దేశాల సరసన భారత్ చేరింది.

*** రూ.12,470 కోట్లతో రహదారుల అభివృద్ధి**

ఈ కార్యక్రమంతో పాటు హర్యానాలో రూ.12,470 కోట్లకు పైగా విలువైన పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేసి, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా సుమారు రూ.9,680 కోట్ల వ్యయంతో నిర్మించిన 158 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీఅమృత్‌సర్‌కత్రా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ వల్ల ఢిల్లీకత్రా ప్రయాణ సమయం 14 గంటల నుంచి 6 గంటలకు, ఢిల్లీఅమృత్‌సర్ ప్రయాణ సమయం 8 నుంచి 4 గంటలకు తగ్గనుంది. ఇది వైష్ణోదేవి యాత్రికులకు, పర్యాటకులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అదేవిధంగా అంబాలా కాలా అంబ్, జింద్‌గోహానా జాతీయ రహదారులను కూడా జాతికి అంకితం చేశారు. జింద్‌గోహానా రహదారి వల్ల ప్రయాణ సమయం రెండు గంటల నుంచి 40 నిమిషాలకు తగ్గనుంది. హన్సీ బరవాలా రహదారి విస్తరణ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.

*** వైద్యం, మౌలిక సదుపాయాలకు పెద్దపీట**

కురుక్షేత్ర నగరంలో రైల్వే క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిర్మించిన ఎలివేటెడ్ రైల్వే ట్రాక్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు. ఇది రైలు, రోడ్డు రవాణా వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచుతుంది. రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేసే దిశగా భివానీలోని పండిట్ నేకీ రామ్ శర్మ ప్రభుత్వ వైద్య కళాశాల, నార్నౌల్‌లోని మహర్షి చ్యవన్ మెడికల్ కాలేజీ, రావు తులారామ్ ఆసుపత్రిని జాతికి అంకితం చేశారు. ఈ సంస్థల ద్వారా హర్యానాలో వైద్య విద్య, ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు సిక్కు గురువుల చరిత్ర, వారి త్యాగాలు, దేశ సంస్కృతికి వారు అందించిన సేవలను ఆధునిక టెక్నాలజీతో ప్రదర్శించేందుకు కురుక్షేత్రలో నిర్మించనున్న సిక్కు మ్యూజియానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులన్నీ హర్యానా సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

## రేషన్‌కార్డు లబ్ధిదరులందరూ ఈకేవైసీ పూర్తి చేయాలి

*** జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్**



ప్రజాస్ఫూర్తి,మెదక్ జిల్లా: పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులైన రేషన్ కార్డుదారులందరూ ఈకేవైసీ నీ ఈ నెలాఖరు (జూలై 31)లోగా తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని, భారత ప్రభుత్వానికి ఈకేవైసీ వివరాలను నవీకరించాల్సి ఉన్నందున జిల్లాలో ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని రేషన్ షాప్ డీలర్లు తమ పరిధిలోని లబ్ధిదారులతో పాటు పోర్టబిలిటీ ద్వారా రేషన్ పొందుతున్న లబ్ధిదారుల ఈకేవైసీ ని కూడా తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. మెదక్ జిల్లాలో అన్ని రేషన్ షాప్ డీలర్లు ప్రతిరోజూ నిరంతరాయంగా రేషన్ దుకాణాలను తెరిచి ఉంచి, అర్హులైన లబ్ధిదారులందరికీ, అలాగే పోర్టబిలిటీ ద్వారా రేషన్ పొందుతున్న లబ్ధిదారులకు కూడా ఈకేవైసీ నిర్వహించి, జూలై 31వ తేదీలోగా 100 శాతం ఈకేవైసీ పూర్తి చేయాలని సూచించారు. త్వరలో కమిషనర్ జిల్లాల వారీగా ఈకేవైసీ పురోగతిని సమీక్షించనున్నందున, అర్హులైన రేషన్ కార్డుదారులు తమ సమీప రేషన్ దుకాణాన్ని సందర్శించి జూలై 31వ తేదీలోగా ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు.

## కళ్లెంలో కలెక్టర్ సందర్శన

### శాస్త్రీయ వ్యవసాయం పై రైతులకు సూచనలు



లింగాల ఘణపురం/జనగామ : జిల్లా లోని లింగాల ఘణపురం మండలం కళ్లెం గ్రామంలో రైతు నక్కిర్త శ్రీనివాస్ సెమీ ఆర్గానిక్ విధానంలో డ్రిప్ ఇరిగేష న్ ద్వారా సాగు చేస్తున్న కూరగాయల తోటను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పరిశీలించారు. ఈ సం దర్భంగా సాగు విధానం, డ్రిప్ ఇరిగేషన్ వినియోగం, నీటి నిర్వహణ, సేంద్రియ ఎరువుల వినియోగం,ఉత్పత్తి వ్యయం , దిగుబడి, మార్కెటింగ్ తదితర అంశా లపై రైతుతో మాట్లాడి వివరాలు తెలు సుకున్నారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించడంతో పాటు భూ మి సారవంతత పెరుగుతుందని కలెక్ట ర్ తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ వల్ల నీటి పొదుపుతో పాటు సాగు ఖర్చులు కూ డా తగ్గుతాయని పేర్కొన్నారు. మట్టి ప రీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువుల ప్రాధాన్యం, మార్కె ట్ అవసరాలకు అనుగుణంగా సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని రైతు లకు సూచించారు. జిల్లాలో ఇతర రైతు లు కూడా ఆధునిక, నీటి పొదుపు సా గు విధానాలను అవలంబించేలా వ్యవ సాయ శాఖ అధికారులు అవగాహన క ల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి అం బికాసోనీ, డీఆర్‌డీఓ భాస్కర్, సంబం ధిత అధికారులు, గ్రామ సర్పంచ్, రైతు లు పాల్గొన్నారు.

## వడ్లకొండ లో 'మ్యాజిక్ డ్రైన్' పైలట్ ప్రాజెక్టు ప్రారంభం

*** మురికి నీటి నిర్వహణకు వినూత్న విధానం యొక్క పనుల పరిశీలన : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

జనగామ, ప్రజాస్ఫూర్తి : మురికి నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా, భూమిలోకి సురక్షితంగా ఇంకిపోయేలా 'మ్యాజిక్ డ్రైన్' విధానాన్ని జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నారు. ఈ విధానంలో 30 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూ డు సోక్‌పిట్లను ఏర్పాటు చేసి, నీరు గు రుత్వాకర్షణ శక్తి ఆధారంగా సహజ సిద్ధంగా భూమిలోకి ఇంకిపోయేలా ప్రత్యేక నమూనాలో నిర్మాణం చేపడు తున్నారు. సోక్‌పిట్లలో వివిధ పరిమా ణాల కంకర పొరలను శాస్త్రీయంగా అ మర్చడంతో పాటు 150 GSM జియో టెక్స్‌టైల్ ఫాబ్రిక్‌ను వినియోగించడం ద్వారా నీటి శుద్ధి మెరుగుపడి, మట్టి క లవకుండా వ్యవస్థ ఎక్కువ కాలం సమ ర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసు కుంటున్నారు. ఈ విధానం ద్వారా రోడ్ల పై మురికి నీరు నిల్వ ఉండకుండా ఉం డటంతో పాటు పారిశుద్ధ్యం మెరుగు ప డి, భూగర్భ జలాలు పునరుద్ధరణకు దోహదం చేయనుంది. అలాగే దోమల వ్యాప్తి, దుర్వాసన వంటి సమస్యలు కూడా తగ్గనున్నాయి. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వడ్లకొండ లో నిర్మిస్తున్న మ్యాజిక్ డ్రైన్ పనులను పరిశీలించారు. వంద మీటర్ల పొడవు తో మూడు లేయర్లుగా చేపడుతున్న నిర్మాణాన్ని పరిశీలించి, ప్రతి ప్రాంతం లో అవసరానికి అనుగుణంగా సోక్ పి ట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించా లని, వివిధ పరిమాణాల కంకర పొర లు, జియోటెక్స్‌టైల్ ఫాబ్రిక్‌ను నిబంధ నల మేరకు ఉపయోగించాలని సూచిం చారు. నీరు సులభంగా భూమిలోకి ఇం కిపోయేలా తగిన వాలుతో పనులు చే పట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో డీఆర్డీఓ భాస్కర్, ఈజీఎస్ పీడీ సూరి, జనగామ ఎంపీడీఓ మ హేష్ నాయక్, సర్పంచ్ రాంమోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మ అవార్డులకు అర్హులైన వ్యక్తుల నుండి నామినేషన్లకు ఆహ్వానం

*** జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**



ప్రజాస్ఫూర్తి,మెదక్ జిల్లా: మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, భారత ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్ఠాత్మక పద్మ అవార్డులు - 2027 కొరకు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన అర్హులైన వ్యక్తుల నుండి నామినేషన్లు/ సిఫార్సులు ఆహ్వానించబడుతున్నాయని, శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. కళలు, సాహిత్యం & విద్య, వైద్యం, విజ్ఞాన శాస్త్రం & ఇంజినీరింగ్, సామాజిక సేవ, ప్రజా వ్యవహారాలు, క్రీడలు, పరిశ్రమలు, వాణిజ్యం తదితర రంగాలలో విశేష కృషి చేసిన వ్యక్తులను గుర్తించి వారి పేర్లను ప్రతిపాదించవచ్చు.ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజాప్రతినిధులు తమ పరిధిలోని అర్హులైన వ్యక్తులను గుర్తించి, వారి పూర్తి వివరాలు, విశిష్ట సేవల సంక్షిప్త నివేదికతో కూడిన ప్రతిపాదనలను జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారికి నిర్ణీత గడువులోగా పంపించవలసిందిగా కోరడమైనది. పద్మ అవార్డులకు సంబంధించి నామినేషన్లు సమర్పించేటప్పుడు భారత ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలి. సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించి, అర్హులైన వారి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించబడతాయి.

## విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు, ఆరోగ్యంగా ఉండేలా చూడాలి

*** జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**



ప్రజాస్ఫూర్తి నల్లగొండ : విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు వారు ఆరోగ్యంగా ఉండేలావ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా ,శాలిగౌరారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో సివిల్ పనులు జరుగుతుండగా అన్నింటి పై ఆరా తీశారు. నీటి సంపు ,సెప్టిక్ ట్యాంకు, అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, మట్టి దిబ్బలు, చెత్త కుప్పలు, కంకర సిమెంట్ ,ఇసుక ,కర్రలు ఇనుప చువ్వలు ఉండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే డోజర్ ఏర్పాటు చేసి పాఠశాల ఆవరణ మొత్తం శుభ్రంగా చేయించాలని, ఎక్కడపడితే అక్కడ సిమెంటు ,కర్రలు వంటివి వేయకూడదని,చెత్త చెదారం వల్ల పాములు ,తెల్ల వంటివి పాఠశాలలో సంచరించకుండా చూడాలని, బాత్రూముల తో పాటు అన్ని శుభ్రంగా ఉంచాలని, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ప్రవల్లికను, ఎంపీడీవో రజితను, గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్యం సరిగాలేదని, ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు .తక్షణమే గ్రామంలోని అన్ని మురికి కాలువలను శుభ్రం చేయించడమే కాకుండా, కేజీబీవీ, ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించాలని ,పారిశుధ్య లోపం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రభుత్వం సరఫరా చేసిన పాఠశాల యూనిఫామ్ కొలతలు సరిగా లేనందువల్ల ఎక్కువ మంది విద్యార్థినిలు వాటిని ధరించడం లేదని తెలుసుకొని తక్షణమే ఏపీఎం ను అక్కడికి పిలిపించి యూనిఫాం సరఫరా చేసిన టైలర్ ను పాఠశాలలోనే రెండు, మూడు రోజులు ఉంచి విద్యార్థినిల కొలతలు తీసుకొని అక్కడికక్కడే యూనిఫామ్ కుట్టించి ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేసి విద్యార్థులు కంప్యూటర్లను ఉపయోగిస్తున్నది లేనిది కంప్యూటర్ల ద్వారా విద్య అందిస్తున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. టెక్స్ట్ బుక్కులు, నోటుబుక్కులు వచ్చాయా? అని విద్యార్థినిలను ప్రశ్నించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ వద్దిపాముల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. కాగా ఇక్కడ విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో మాట్లాడుతూ యూనిఫామ్, భోజనం, నోట్ బుక్కులు, పుస్తకాలు, కిట్స్ గురించి అడిగారు. ఎలాంటి సబ్జెక్టులు నేర్చుకున్నారని? బాగా చదువుకోవాలని తెలిపారు. కాగా విద్యార్థులు అన్నం వృధా చేస్తుండగా వారికి అన్నం విలువ తెలిసే విధంగా చూడాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు.నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, ఇన్చార్జ్ ఎంపిడిఓ రజిత, తదితరులు ఉన్నారు.

## సూర్యాపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

*** మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, ఇంజనీరింగ్,పరిశుద్ధ్య విభాగంలో ఖాళీ పోస్టుల భర్తీ, త్రాగునీటి సరఫరా మెరుగుదల, యూజీడీ పనుల అనంతరం రోడ్ల పునరుద్ధరణతో పాటు శ్రీ లింగమంతుల స్వామి గుట్ట చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కే. శ్రీదేవికి విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలనే విజ్ఞప్తితో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కే. శ్రీదేవిని కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు వివిధ గ్రాంట్ల ద్వారా ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు. పట్టణంలో తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు అదనపు పైప్‌లైన్ల ఏర్పాటు కోసం నిధులు అవసరమని, ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. అలాగే తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన శ్రీశ్రీ లింగమంతుల స్వామి గుట్ట సమీపంలోని చెరువును సుందరీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే పట్టణానికి ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఇదే సందర్భంగా పట్టణంలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనుల కారణంగా తవ్విన రోడ్లను ఇప్పటికీ పూర్తిస్థాయిలో పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని టీ.కే. శ్రీదేవి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆమె సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్‌తో నేరుగా ఫోన్‌లో మాట్లాడి, రోడ్ల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

## సురక్షిత తాగునీటి సరఫరా పై ఆదేశాలు

**: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**

*** చీటకోడూరు పంప్‌హౌస్‌ను పరిశీలించిన కలెక్టర్**



జనగామ, ప్రజాస్ఫూర్తి : మండలం లోని చీటకోడూరు పరిధిలోని పట్టణ నీటి శుద్ధి కేంద్రం (పంప్‌హౌస్), డ్యాంను జి ల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవా రం సందర్శించి, పరిశీలించారు. ప్రజల కు నిరంతరాయంగా నాణ్యమైన, సుర క్షిత తాగునీరు అందించేందుకు అధికారులు సమర్థవంతంగా పని చేయాలని ఆదేశించారు.పంప్‌హౌస్ పనితీరు, మోటార్ల సామర్థ్యం,నీటి శుద్ధి ప్రక్రియ, నిల్వ, పంపిణీ వ్యవస్థపై అధికారులను అడిగి వివరాలు తెలు సుకున్నారు. 5 లక్షల లీ టర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని సూచించారు. మోటార్లకు అవసర మైన మరమ్మతులు వెంటనే చేప ట్టి, విడిభాగాలు సమకూర్చాలని, క్లోరి నేషన్, నీటి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశిం చారు. పైప్‌లైన్ లీకేజీలు, విద్యుత్ అం తరాయాలు వంటి సమస్యలను వెంట నే పరిష్కరించి, పంపింగ్ వ్యవస్థను ని రంతరం పర్యవేక్షించాలని సూచించారు . పంప్‌హౌస్, నీటి నిల్వ కేంద్రాల పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుతూ భద్ర తా ప్రమాణాలు పాటించాలని, తాగు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలన లో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ రె డ్డి, మిషన్ భగీరథ అధికారులు శ్రీకాంత్, సూర్యతో పాటు సంబంధిత అధికారు లు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలీస్ నిఘా వ్యవస్థ మరింత పటిష్టం




ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో రాత్రి వేళల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు సత్వర సహాయం అందించే నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా జిల్లా పోలీసు శాఖ మరో కీలక చర్య చేపట్టింది. నైట్ బీట్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి అవసరమైన రిఫ్లెక్టివ్ జాకెట్లు, ఎల్ఈడీ బ్యాటన్స్, ఫైబర్ లాఠీలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ, రాత్రి వేళల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో నైట్ బీట్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు, చీకటి వీధులు, నిర్మానుష ప్రాంతాలు, కాలనీలు, ప్రధాన కూడళ్లు, జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై నిరంతరం అప్రమత్తంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది భద్రత కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఎస్పీ, రాత్రి సమయంలో వాహనదారులకు పోలీసులు స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టివ్ జాకెట్లు ఉపయోగపడతాయని, దీంతో రోడ్డు ప్రమాదాల అవకాశాలు తగ్గడంతో పాటు విధుల నిర్వహణ మరింత సురక్షితంగా ఉంటుందని తెలిపారు. ఎల్ఈడీ బ్యాటన్స్ ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీలు, అత్యవసర పరిస్థితుల్లో హెచ్చరిక సంకేతాలు ఇవ్వడంలో ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఫైబర్ లాఠీలు శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అవసరమైన సందర్భాల్లో ఆత్మరక్షణకు, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి నైట్ బీట్ అధికారి తన పరిధిలోని కాలనీలు, గ్రామాలు, వ్యాపార సముదాయాలు, ఏటీఎంలు, బ్యాంకులు, బంగారు ఆభరణాల దుకాణాలు, ఒంటరి ఇళ్లు వంటి సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపించిన వెంటనే తనిఖీలు చేపట్టి, అవసరమైతే ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్, వాహనాల చోరీలు, ఇతర ఆస్తి సంబంధిత నేరాలను ముందుగానే అరికట్టేలా గస్తీని మరింత పటిష్టం చేయాలని, ప్రజల్లో భద్రతాభావం పెంపొందేలా పోలీసులు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించే మహిళలు, వృద్ధులు, అత్యవసర సహాయం అవసరమైన వారికి వెంటనే స్పందించి పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి భద్రత, విధి నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడం జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న జిల్లా ఎస్పీ, ఆధునిక సాంకేతిక పరికరాలు, భద్రతా సామగ్రిని అందుబాటులోకి తీసుకువచ్చి పోలీసింగ్‌ను మరింత ఆధునికీకరిస్తామని తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించడంలో నైట్ బీట్ వ్యవస్థ అత్యంత కీలకమని, ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా, ప్రజలకు అందుబాటులో ఉండేలా విధులు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ లు సంతోష్, శ్రీను మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై వరుస విషాదాలు

*** రెండు చోట్ల ఘోర ప్రమాదాలు, నలుగురు మృతి, ఒక్కరికి తీవ్ర గాయాలు.**

జనగామ, ప్రజాస్ఫూర్తి : హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై గురువా రం రెండు వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాలు విషాదాన్ని నింపాయి. స్టేష న్ ఘనపూర్ మండలం చాగల్లు సమీ పంలో ఇసుక లారీని కారు ఢీకొన్న ఘ టనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. అదే రోజు జన గామ జిల్లా కేంద్రంలోని బైపాస్ వద్ద బై క్ ను కారు ఢీకొనడంతో మరో ఘోర ప్ర మాదం జరిగింది. ఈ ఘటనలో లింగా ల ఘణపురం మండలం, మాణిక్యపు రం గ్రామానికి చెందిన మరికుక్కల రా ములు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి అయిన జాటోతూ కిషన్ కు తీవ్ర గాయాలు కావడంతో 108 అంబు లెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలిం చారు.రెండు ప్రమాదాల సమాచారంతో పోలీసులు ఘటనాస్థలాలకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదే హాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదా లకు గల కారణాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపా రు.

## రైతులకు యూరియా, విత్తనాల కొరత ఉండొద్దు

**: జిల్లా కలెక్టర్సందీప్ కుమార్ ఝా**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో రైతు లకు నాణ్యమైన యూరియా, విత్తనాలు ,ఇతర వ్యవసాయ ఇన్‌పుట్లు ఎలాంటి కొరత లేకుండా సకాలంలో అందుబా టు లో ఉంచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించా రు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించి న ఎస్.హెచ్.జి మహిళా శక్తి రైతు సేవా కేంద్రాల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 62 రైతు సేవా కేంద్రాల్లో ప్రస్తుతం 44 కేంద్రాలు పనిచే స్తుండగా, మరో 15 ఈ పోస్ యంత్రా ల పంపిణీతో మొత్తం 59 కేంద్రాలు రై తులకు సేవలు అందించనున్నట్లు తెలి పారు. ప్రతి కేంద్రంలో స్టాక్, ఇండెంట్, లైసెన్సులు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వ హించాలని, అధికారులు నిరంతరం ప ర్యవేక్షించాలని సూచించారు. అనంత రం మహిళా శక్తి రైతు సేవా కేంద్రాలకు 15 ఈ పోస్ యంత్రాలను కలెక్టర్ పం పిణీ చేశారు. సమావేశంలో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు,స్త్రీ నిధి బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీ లో పదివేల మంది మహిళకు ఉచితంగా కుట్టు శిక్షణ



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో మదర్ ఇండియా సేవా సంస్థ ఆధ్వర్యంలో 150 మంది మహిళలకు కుట్టు శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా వారికి సర్టిఫికెట్ల కోసం తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తన సొంత ఖర్చులతో 90,000/ చెక్కును మదర్ ఇండియా నిర్వాహకులు బొజ్జ సంధ్యారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి నివాసం జరిగిన కార్యక్రమంలో 108 మంది మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ లోని వార్డులలో కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి పదివేల మంది మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణను అందించి, స్వయం ఉపాదిని అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, కౌన్సిలర్ లు జ్యోతి కరుణాకర్, నామ అరుణ, బైరబోయిన శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు,పాలగాని కృష్ణ, కోడి శిరీష, నాయకులు వల్దాసు దేవేందర్, ధర్మా నాయక్, తండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హీరో మంచు విష్ణు మెదక్ రాక



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, టూరిజం శాఖ ఆహ్వానం మేరకు జిల్లాకు శనివారం విచ్చేయనున్న విలక్షణ హాలీవుడ్ నటుడు మంచు విష్ణుకు అభిమానులు, ప్రజలందరూ ఘనంగా స్వాగతం పలకాలని తెలిపారు. మంచు విష్ణు బృందం ఉదయం 8:30 గంటలకి ఏడుపాయల వన దుర్గ భవాని మాత దర్శనం, 9 గంటల 45 నిమిషాలకు ప్రముఖ మెదక్ ఖిల్లా సందర్శన, 11:15 నిమిషాలకు క్యాథడ్రాల్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసి మీడియా ప్రతినిధులతో సమావేశం లో పాల్గొంటారు. హీరో మంచు విష్ణు పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# శాలిగౌరారం మండల కేంద్రంలో
# జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీలు

* **ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బందికి,గ్రామ పంచాయతీ కార్యదర్శికి షో కాజ్ నోటీస్.**
* **ఇంచార్జ్ ఎంపీడీవో కు మెమో జారీ..**



ప్రజాస్ఫూర్తి, నల్గొండ : ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలోని వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ విధానాన్ని పాటించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలు పని చేసే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో రాత్రి సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజలు వైద్యం కోసం ఆసుపత్రులకు వచ్చినప్పుడు సేవాభావంతో చికిత్స అందించాలని, ఓపికగా వారి సమస్యను విని చికిత్స అందించడమే కాకుండా, సరైన సమాధానాలు ఇవ్వాలని ఆదేశించారు .శుక్రవారం అయన నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, మందుల స్టాక్ రిజిస్టర్ ను, మందులను పరిశీలించారు. కాగా ఇటీవల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి పాము, తేలు, కోతుల కాటుకు గురి కాగా వారిని నల్గొండలోని జిజిఎస్ తో పాటు, ఇతర ఆస్పత్రులకు రెఫర్ చేసినట్లు తెలుసుకొని ఎలాంటి కారణాలు లేకుండా రిఫర్ చేయవద్దని పిహెచ్ సి వైద్యురాలిని ఆదేశించారు. మందులను ఎప్పటికప్పుడు పరిశీలించి ఎక్స్పైరీ దాటిన వాటిని వెంటనే వైద్య ఆరోగ్య శాఖకు పంపించి ఆన్లైన్ ద్వారా వాటి స్థానంలో కొత్త మందులు తెప్పించుకోవాలని చెప్పడమే కాకుండా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో ఫోన్ లో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో పాము, కుక్క, తేలు, కోతుల కాటుక గురైనప్పుడు తక్షణమే వైద్యం చేసే విధంగా అవసరమైన మందులన్ని పి హెచ్ సి లలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రి నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా ఉండటం, విధుల పట్ల అంకిత భావం చూపించకపోవడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఉద్యోగులు అందరికీ షో కాజ్ నోటీస్ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. సిబ్బందితో ప్రతి వారం సమావేశాలు నిర్వహించి ఆసుపత్రి ద్వారా అందించే వైద్య సేవలతో పాటు, ఆసుపత్రి నిర్వహణపై సమీక్ష నిర్వహించాలని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ శిల్పి ని ఆదేశించారు. రాత్రిపూట విధులు నిర్వహించే వారికి రోస్టర్ ను ఏర్పాటు చేసి బాధ్యత వహించేలా చూడాలని చెప్పారు. ఆస్పత్రి మరమ్మతులకై ఎంపీ లాడ్స్ ద్వారా మంజూరైన నిధులతో తక్షణమే మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. అంతకుముందు కేజీబీవీ పాఠశాల సందర్శన సందర్భంగా గ్రామంలో పారిశుధ్య లోపం అలాగే పాఠశాలలో కూడా పారిశుద్ధ్యం లోపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి కి సోకాజ్ నోటీస్ జారీ చేయాలని, అలాగే ఇన్చార్జి ఎంపిడివో రజిత కు మేమో జారీ చేయాలని ఆదేశించారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు ప్రజలు నమ్మొద్దు

**: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



లింగాలఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు, రైతులు విశ్వసించవద్దని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.మండలంలోని సిరిపురం లో రూ.10 లక్షల తో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి , ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మండల కేంద్రం లోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణ లో కల్యాణలక్ష్మి -షాదీ ముబారక్, ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎల్‌నీనో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ తెలంగాణలోని పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్నే బాధ్యులను చేయడం సరికాదన్నారు. రైతులు పరిస్థితులకు అనుగుణంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని, వరి సాగు చేస్తే నీటి లభ్యత పై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కల్వకుంట్ల కుటుంబమే లబ్ధి పొందిందని ఆరోపించారు. సిరి పురం గ్రామంలో ఇప్పటికే రూ.1.60 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని,మరో విడతలో ఇళ్లు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, రహదారులు, విద్యుత్ లైన్ మార్పిడి వంటి పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలు పండించాలి

* **ఏవో రాజేశ్వరి**




ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : చుంచుపల్లి మండల పరిధిలోని పెనగడప గ్రామంలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన నిర్వహించారు . ఈ సందర్భంగా మండల ఏవో బి. రాజేశ్వరి పాల్గొని ఆమె మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గడంతో పాటు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు మార్పిడి చేయాలని ఆమె సూచిస్తూ , అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా నీరు తక్కువగా అవసరమయ్యే పంటలు పప్పు దినుసులు, చిరుధాన్యాల జొన్న , సజ్జ,కొర్రలు, వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారం సీతారాములు , ఉప సర్పంచ్ పటాన్ మహమూద్ ఖాన్, ఏఈఓ మమత, గ్రామ కార్యదర్శి సురేష్, , స్థానిక రైతులు పాల్గొన్నారు .

## వ్యాపార అభివృద్ధి యే నగరాభివృద్ధి

**మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి..**



ప్రజాస్ఫూర్తి,నల్లగొండ. : వర్తక వాణిజ్య వ్యాపార రంగాలు అభివృద్ధి చెందినప్పుడే నల్లగొండ నగరం అభివృద్ధి చెందుతుందని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆమె నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా అన్ని రకాల ఎలక్ట్రికల్ స్పేర్ పార్ట్స్ తో ఏర్పాటుచేసిన షో రూమ్ను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస యాదవ్ మాజీ ఎంపీపీ మనిమద్దే సుమన్, కార్పొరేటర్ వజ్జె సంతోషిని రమేష్, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సమస్యల నిలయం...
## పాత కొత్తగూడెం పిహెచ్ సి



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం: కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో గల పాత కొత్తగూడెంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో అనేక సమస్యలను బృందం గుర్తించారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యల నిలయంలో మారిందని , హాస్పిటల్ ప్రాంగణంలో గడ్డి , పిచ్చి మొక్కలు బాగా పెరిగి దోమలకు ఆవాసం తో పాటు ప్రహరీ గోడ లేకపోవడంతో పశువులకు నిలయంగా తయారైందని , కంటింజెట్ వర్కర్ లేక హాస్పిటల్ శుభ్రం చేసే వారు లేరని, మందులు నిల్వ చేయడానికి స్టోర్ రూమ్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ సభ్యులు ఆలేటి శ్రీనివాస్, మంద నాగకృష్ణ, నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు, సాహెభి,శివ, ముత్తేష్, బాలకృష్ణ, రాములు, రఘు, సాయి భాస్కర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో తీవ్రమైన సంక్షోభం

* **కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సరళీకరణ విధానాలతోనే రైతుల ఆత్మహత్యలు**
* **అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం హయాంలో సంక్షోభం ఏర్పడిందని అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఏచూరి గార్డెన్ లో నిర్వహించిన అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో విజ్జు కృష్ణన్ మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పలాస, విజయవాడ, ఖమ్మం, గుంటూరు లో అఖిలభారత కిసాన్ సభ మహాసభలు నిర్వహించామని 36వ అఖిలభారత కిసాన్ సభ మహాసభ లు నల్గొండ పట్టణంలోనిర్వహించబోతున్నామని తెలిపారు. సంక్షోభం కారణంగా ఇంకా ఎక్కువమంది ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. దేశంలో ఆర్థిక సరళీకరణ విధానాల కారణంగా అప్పుల కారణంగా ఈ 12 సంవత్సరాలలో 10 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు జూలై 29న ఢిల్లీలో సంయుక్త కిసాన్ సభ ట్రేడ్ యూనియన్లు వ్యవసాయ కార్మిక సంఘాలు కలిసి సదస్సునిర్వహించనున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 10న అన్ని రాష్ట్రాల్లో కార్మిక కర్షక ఐక్యతతో పది లక్షల మందితో జైల్ బరో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలలో 736 మంది రైతులు చనిపోయారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రైతులు కార్మికులు కర్షకులు పోరాడాలని పిలుపునిచ్చారు.

## అనుమతి లేని రెండు ప్రైవేట్ ల్యాబ్‌లు సీజ్

* **నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: డీఎంహెచ్‌వో డా. రాహుల్**



నల్లగొండ , ప్రజాస్ఫూర్తి : నిబంధనలకు విరుద్ధంగా, చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న రెండు ప్రైవేట్ ల్యాబ్‌లను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. గుర్రంపోడు మండల కేంద్రంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. రాహుల్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో గణేష్ ల్యాబ్ మరియు బాలాజీ ల్యాబ్లో పలు ఉల్లంఘనలు వెలుగుచూశాయి. ల్యాబ్‌ల రిజిస్ట్రేషన్ గడువు ముగిసినా పునరుద్ధరించకుండా నిర్వహించడం, ల్యాబ్ పరీక్షల్లో గడువు ముగిసిన రియాజెంట్లను వినియోగించడం, భద్రతా, నాణ్యత ప్రమాణాలను పాటించకపోవడం, రోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేయడం వంటి లోపాలను అధికారులు గుర్తించారు. దీంతో రెండు ల్యాబ్‌లను సీజ్ చేసి, కార్యకలాపాలను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డా. రాహుల్ మాట్లాడుతూ, జిల్లాలో అనుమతి లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబొరేటరీలు నిర్వహిస్తే తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గడువు ముగిసిన రిజిస్ట్రేషన్లను వెంటనే పునరుద్ధరించుకోవాలని, కొత్తగా ప్రారంభించే సంస్థలు ముందుగా రిజిస్ట్రేషన్ పొందాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన వైద్య సేవలు అందించేందుకు తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. తనిఖీల్లో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. నాగేష్, ఆరోగ్య విద్య విస్తరణాధికారి ఎ. అంజయ్య గౌడ్, సీసీ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## టీవీఆర్ స్కూల్ లో ఘనంగా ఇన్వేస్టరి సెర్మని



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ అపూరూప కాలనీలో గల టీవీఆర్ గ్రూప్ అఫ్ స్కూల్ లో టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులచే ఇన్వేస్టరి సెర్మని (క్రమశిక్షణ మండలి) ఘనంగా నిర్వహించారు. ధర్మాన్ని నువ్వు రక్షిస్తే నిన్ను ధర్మం రక్షిస్తుంది అను నిఘంటువుకు నిలువెత్తు నిదర్శనం గా ధర్మా గ్రూప్ ,శాంతి గ్రూప్, ప్రేమ గ్రూప్, సత్యా గ్రూప్, 4 నాలుగు విభాగాలకు హౌస్ కెప్టెన్, హౌస్ టీచర్స్ లను నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ శ్యాం బాబు విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు స్లాషెస్, బ్యాడ్జీలు అందజేశారు. 7వ, 8వ ,9వ తరగతి విద్యార్థినీ విద్యార్థుల చే ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకున్నారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, సి సి ఏ బాయ్, సి సి ఏ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్ బాయ్, స్పోర్ట్స్ కెప్టెన్ గర్ల్, డిస్ప్లిన్ కెప్టెన్స్, స్కూల్ కల్చరల్ కెప్టెన్స్ లుగా గెలిచిన వారిని స్కూల్ క్యాబినెట్ గా పరిగణించి ప్రమాణస్వీకారం మార్చ్ ఫాస్ట్ ద్వారా గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యఅతిథి ఎస్ ఐ శ్యాం బాబు మాట్లాడుతూ ఉన్నతమైన విద్యను అవలంబిస్తూ జ్ఞానవంతులుగా క్రమశిక్షణ గల విద్యార్థినీ విద్యార్థులుగా ఎదగాలన్నారు. విద్యార్థి దశ నుండి నాయకత్వపు లక్షణాలను అలవర్చుకొని స్నేహపూరితమైన మనస్తత్వాన్ని, పెద్దల పట్ల గురువుల పట్ల సమాజం పట్ల గౌరవ మర్యాదలతో నిధులే విధంగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులను వారిని తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులను టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి. కోటి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం జయరాజ్, విద్యార్థిని విద్యార్థులు, హౌస్ వైజ్ టీచర్లు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐఐటీ ఖరగ్‌పూర్‌కు ఎంపికైన ఖమ్మం జిల్లా గిరిజన విద్యార్థిని

* **గ్రామీణ,గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఈ ఘనత సాధించడం విశేషమని పలువురు అభినందించారు**



పాలేరు, ప్రజా స్ఫూర్తి:ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గైగోళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని హత్య తండాకు చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్ కూతురు బాదావత్ మాన్విత, దేశంలోని అత్యున్నత విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటి ఖరగ్‌పూర్ లో బీటెక్ ప్రవేశం సాధించి జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. బాదావత్ లక్ష్మణ్ నాయక్, విజయలక్ష్మి దంపతుల కుమార్తె అయిన మాన్విత జేఈఈ అడ్వాన్స్‌డ్-2026లో ప్రతిభ కనబరిచి ఐఐటి ఖరగ్‌పూర్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో సీటు పొందింది. గ్రామీణ,గిరిజన ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఈ ఘనత సాధించడం విశేషమని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా మాన్విత మాట్లాడుతూ.. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు రావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. సివిల్స్ విభాగంలో రాణించాలనేది తన కల అని చెప్పారు.తమ ప్రిన్సిపాల్, టీచర్ల ప్రోత్సాహం వల్లే తాను ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు సాధించగలిగానని మన్విత పేర్కొన్నారు.మన్విత విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ ని కలిసిన మానుకోట జేఏసీ ప్రతినిధులు

* **ఉద్యమకారులకు కాంగ్రెస్ మానిఫెస్టో హామీలను వెంటనే అమలు చేయాలని వినతి**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : హైదరాబాద్‌లో తెలంగాణ అమరవీరుల స్మారక చిహ్నం ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఉద్యమకారులతో నిర్వహించిన సమావేశంలో మానుకోట జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మానుకోట జేఏసీ తరఫున ప్రొఫెసర్ కోదండరాం కి వినతిపత్రం అందజేసి, కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి, తొలి దశ , మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో అమరులైన వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఉద్యమంలో గాయపడినవారు, కేసులు ఎదుర్కొని జైలు జీవితం గడిపిన ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, నెలవారీ పెన్షన్, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేసి, ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాలని కూడా వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మానుకోట జేఏసీ కన్వీనర్ డా. దోలి సత్యనారాయణ, కో కన్వీనర్ పిల్లి సుధాకర్, ఉమ్మడి జిల్లా టీజేఏసీ సెక్రటరీ జనరల్ మైస శ్రీనివాసులు, జేఏసీ నాయకులు చాగంటి కిషన్, నలమాస సాయి, తొర్రూరు డివిజన్ జేఏసీ కన్వీనర్ కె. ప్రవీణ్ రాజ్, రవి నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల మధ్య సరైన అంతరం పాటించడంతో తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుంది

* **జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు**

భువనగిరి, ప్రజాస్ఫూర్తి : పిల్లల మధ్య సరైన అంతరం పాటించడం వల్ల తల్లి , శిశువు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు కుటుంబం ఆరోగ్యవంతంగా, ఆర్థికంగా బలోపేతం అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు వివరించారు.ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశానుసారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు, అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూలై 11 నుండి 18 జూలై వరకు జిల్లా వ్యాప్తంగా ప్రపంచ జనాభా దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతలో కుటుంబ జీవనం, పునరుత్పత్తి ఆరోగ్యం, బాధ్యతాయుతమైన తల్లిదండ్రుల పాత్రపై అవగాహన పెంపొందించాలని సూచించారు. 30 సంవత్సరాల లోపు వివాహాలు , 20 సంవత్సరాల లోపు గర్భధారణలను నిరోధించే దిశగా ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా , శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, మహిళా సంఘాలు, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు , అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామం, ప్రతి వార్డులో కుటుంబ నియంత్రణ, తల్లిశిశు ఆరోగ్యం, పోషకాహారం , బాల్య వివాహాల నివారణపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ



కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి డా. ఎం. మనోహర్ , ప్రోగ్రాం అధికారులు డా. వీణ, డా. రామకృష్ణ, డా. సుమన్ కళ్యాణ్, డా. వంశీ కృష్ణ, డెమో పద్మ , జిల్లా , మండల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఇందిరమ్మ ఇండ్లకు మౌలిక వసతులు కల్పించాలి

: **జోగు ప్రకాష్**

జనగామ,ప్రజాస్ఫూర్తి : మూడో విడత ఇందిరమ్మ ఇండ్ల కాలనీ (వీరనారి ఐల మ్మ నగర్)లో ఇళ్లు నిర్మించుకున్న పేద లకు ఇంటి నెంబర్లు కేటాయించి, అన్ని మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కలెక్టర్ కార్యా లయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం పట్ట ణ కార్యదర్శి జోగు ప్రకాష్ పిలుపుని చ్చారు. శుక్రవారం నిర్వహించిన శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2012-13లో పట్టాలు ఇచ్చినా స్థలా లు చూపించలేదని, సీపీఎం ఆధ్వర్యం లో జరిగిన పోరాటాల ఫలితంగా ప్రజ లు అక్కడ చిన్న ఇళ్లు నిర్మించుకున్నారని అన్నారు. ఇప్పటికే నిర్మించిన ఇళ్లకు ఇంటి నెంబర్లు కేటాయించి, సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక సదుపా యాలు కల్పించాలని కోరారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం భూమి కేటాయింపుల వల్ల నష్టపోయిన 72 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కళ్యాణం లింగం అధ్యక్షత వహించగా,మున్సిపట్ల జయ,ఎర్ర రజిత, వరలక్ష్మి,రేణుక, పద్మ, బండ సౌందర్య, ఉపేందర్, సుధాకర్ తదితరులు పాల్గొ న్నారు.

## ఇందిరా మహిళా డెయిరీ పథకంలో పరిపాలనా వ్యయాలను నియంత్రించాలి

* **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలులో పరిపాలనా వ్యయాలను నియంత్రిస్తూ, నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితా ఖరారైన వెంటనే సంబంధిత కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రుణాలు మంజూరైన వెంటనే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.డి. ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, ఎంపీడీవోలు, ఏపీఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ రీసర్వేను సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించాలి

* **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ రీసర్వే కార్యక్రమాన్ని అధికారులు సమగ్రంగా, పారదర్శకంగా,నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.శుక్రవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరును పరిశీలిస్తూ రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియపై రైతులు వ్యక్తం చేసిన సందేహాలు, సమస్యలను ఓర్పుతో విని వాటిపై స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రతి పట్టాదారు భూమిని సంబంధిత భూ యజమానులు, రైతుల సమక్షంలోనే సర్వే చేసి, సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.ఆనంతరం తిరుమలాయపాలెం మండలంలో సీతారామ ప్రాజెక్టు లో భాగంగా నిర్మిస్తున్న టన్నెల్ పనులను బీరోల్ వద్ద కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఇర్రిగేషన్ డిఈ రమేష్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సుధీర్, సర్వే అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

* **ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్**



పాలేరు, ప్రజా స్ఫూర్తి: ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి నాట్లు వేయకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సూచించారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని పోచారం గ్రామంలో రైతులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న నెలలో ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, తగినంత వర్షపాతం లేకపోతే వరి పంట సాగు చేసిన రైతులు పెట్టుబడులు కూడా తిరిగి పొందలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. అందువల్ల రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలైన కంది, జొన్న, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశనగ వంటి పంటలను సాగు చేసి నష్టాలను నివారించాలని సూచించారు. అనంతరం రైతులతో యూరియా సరఫరాపై చర్చించిన కలెక్టర్, ఖమ్మం జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కూసుమంచి మండలానికి ఇప్పటివరకు 20,400 యూరియా బస్తాలు బుక్ చేయగా, రైతులకు అవసరమైన మేర సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు. యూరియా యాప్‌ద్వారా పారదర్శకంగా ఎరువుల పంపిణీ జరుగుతోందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. యూరియా బుక్ చేసుకోవడం రాని రైతులు మీసేవ ద్వారా యూరియా బుక్ చేసుకోవచ్చని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులతో జరిగిన చర్చల్లో, కోతుల బెడద కారణంగా ఇతర పంటలకు మారడం ఇబ్బందిగా ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, సమస్యను సంబంధిత అధికారుల ద్వారా సమగ్రంగా పరిశీలించి, కోతుల బెడద నివారణకు అవసరమైన చర్యలు తీసుకుని త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు , మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, గ్రామ సర్పంచ్ , ఏ ఇ ఓ రవి, జానీ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

* **జిలాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి**
* **జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలిసి మిషన్ భగీరథ, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో ఎల్‌నినో ప్రభావం వల్ల జిల్లాలో ఏర్పడే తాగునీటి పరిస్థితులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదయ్యే అవకాశం లేకపోవడంతో తాగునీటి వనరుల పరిరక్షణ, సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చూడాలని స్పష్టం చేశారు.మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ హాస్టళ్లు, పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, తాగునీటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం తలెత్తకుండా మిషన్ భగీరథ, ఇరిగేషన్, పబ్లిక్ హెల్త్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ కరుణాకర్ , ఇరిగేషన్ ,పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## సులబ్ కార్మికులకు హక్కులకై ఉద్యమిస్తాం

* **సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా**

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: సింగరేణిలో పనిచేస్తున్న సులబ్ కార్మికుల సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించకపోతే వారి హక్కులపై ఉద్యమిస్తామని భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ హెచ్చరించారు. హక్కుల అమలుకై సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జీఎం పర్సనల్ (ఐఆండ్ఆర్) అజయ్‌కు మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్.సంజీవ్ అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి టి.శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అనేక సంవత్సరాలుగా సులభ్ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుంది, చట్టప్రకారం రావలసిన హక్కులకు సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ అడ్డుపడుతుంటే సింగరేణి యాజమాన్యం చూసీ చూడనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఉజ్వల్ శానిటైజేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ సులబ్ కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ అమలు చేస్తామని ముందుకు వచ్చినప్పటికీ సింగరేణి యాజమాన్యం టెండర్ ఇవ్వడం లేదని ఆరోపించారు. సులభ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్, ప్రమాద భీమా, వృత్తి సంబంధమైన వ్యాధులతో సహజ మరణం చెందుతే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె.సీతారామయ్య, డి.బ్రహ్మానందం, సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు, కాపు కృష్ణ, ఎం.డి జాఫర్, తాళ్లపల్లి శ్రీనివాస్, సంజీవ్, మంతెన లక్ష్మయ్య, శివరాత్రి భూమయ్య, వెంకటేష్, మహేశ్వరి, ఈశ్వరి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మైనారిటీ యువత, మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: నిరుద్యోగ మైనారిటీ యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం మెదక్ పట్టణంలోని రషీద్ కాలనీ లో మూడు నెలల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు.తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రాయోజకత్వంలో, హైదరాబాద్‌కు చెందిన ఎన్ఐఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సులో ఉపాధి ఆధారిత శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ సూఫీ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, 11వ వార్డు కౌన్సిలర్ నస్రీన్ బేగం, 12వ వార్డు కౌన్సిలర్ అనీస్ ఫాతిమా హాజరై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ యువత, మహిళలు ఇటువంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక రంగంలో శిక్షణ పొందడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు మహమ్మద్ ఫజిల్, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ సమీ, మహమ్మద్ ఇమ్దాద్ అలీ, మహమ్మద్ ఇస్మాయిల్, సయ్యద్ హాషిం, ఎండి హమీద్, సాదిక్ అలీ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆదాయ పెంపుపై కలెక్టర్ ఫోకస్

* **వాణిజ్య ప్రకటనల పన్ను, ఆస్తి పన్ను వసూళ్లు పెంచాలని ఆదేశం**



స్టేషన్ ఘనపూర్/జనగామ,ప్రజా స్ఫూర్తి : స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచడంతో పాటు పట్ట ణంలో పారిశుద్ధ్యం, తాగునీటి నిర్వహ ణ, పట్టణ ప్రణాళిక, అభివృద్ధి పనుల పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలె క్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కలెక్ట రేట్ లో నిర్వహించిన సమీక్ష సమావే శంలో మున్సిపాలిటీ పనితీరును ఆయ న సమీక్షించారు. ఆస్తి పన్ను, వాణిజ్య ప్రకటనల పన్ను, ట్రేడ్ లైసెన్సుల వసూ ళ్లను తప్పనిసరిగా పెంచాలని, ఖాళీగా ఉన్న మున్సిపల్ దుకాణాలను బహిరంగ వేలం ద్వారా కేటాయించి ఆదా యం పెంచాలని సూచించారు. పట్టణం లో పరిశుభ్రతను మెరుగుపర్చేందుకు ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ వినియోగం పెంచాలని, వీధి కుక్కలు, పందుల ని యంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదే శించారు. ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రతి వార్డుకు ప్రత్యేక వాహనం ఏ ర్పాటు చేయాలని, ఎల్ఆర్ఎస్ దరఖా స్తులను వేగంగా పరిష్కరించాలని తెలి పారు. 15 రోజుల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని, మున్సిపల్ కార్యాల యంలో ఈఆఫీస్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. మున్సిపల్ ఛైర్పర్సన్ తాటికొండ వినయ్ కుమార్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూ ర్తి చేయాలని అధికారులను ఆదేశించా రు. సమావేశంలో మున్సిపల్ కమిషన ర్ రాధాకృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నిర్ధారణ చికిత్స రంగంలో సరికొత్త సాంకేతికత విప్లవం

* రోబోటిక్ శస్త్రచికిత్స, ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీతో క్యాన్సర్‌కు చెక్
* ఆంకాలజీ రోబోటిక్ సైన్సెస్ డాక్టర్ చిన బాబు




ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : క్యాన్సర్‌ను నయం చేయడమే కాదు రోగి జీవితాన్ని మరింత మెరుగ్గా మార్చడం కూడా ఆధునిక శస్త్రచికిత్సల లక్ష్యమని హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సర్జికల్ ఆంకాలజీ , ఆంకాలజీ రోబోటిక్ సైన్సెస్ డాక్టర్ చిన బాబు పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్యూమర్ బయాలజీపై మెరుగైన అవగాహన పెరగడంతో నేటి క్యాన్సర్ శస్త్ర చికిత్సల లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాకుండా రోగికి మంచి జీవన నాణ్యతను అందిస్తూ పూర్తిగా నయం చేస్తుందన్నారు. అత్యంత ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణలలో రోబోటిక్ శస్త్రచికిత్స, ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ ఒకటి అని, ఈ ఆధునిక టెక్నాలజీలు అత్యంత ఖచ్చితత్వం, తక్కువ టిష్యూ డ్యామేజ్, తక్కువ రక్తనష్టం, వేగవంతమైన కోలుకునే అవకాశాలను అందిస్తున్నాయని అన్నారు. హైడెఫినిషన్ 3డి విజన్, ట్రెమర్ ఫ్రీ ఇన్స్ట్రుమెంట్స్, మనిషి చేతి కదలికలను అనుకరించే రైస్తెడ్ ఇన్స్ట్రుమెంట్స్ ద్వారా క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత నైపుణ్యంతో నిర్వహించవచ్చునని తెలిపారు. మహిళల క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ ముఖ్యంగా గర్భాశయ, అండాశయ క్యాన్సర్లలో రోబోటిక్ శస్త్రచికిత్స గొప్ప ఫలితాలను ఇస్తోందని, రడికల్ హైస్టెరెక్టమీ, లింఫ్ నోడ్ డిస్సెక్షన్ వంటి క్లిష్టమైన ఆపరేషన్లు సురక్షితంగా చేయవచ్చునని తెలిపారు. గతంలో 45 రోజుల ఆసుపత్రి ఉండాల్సి వచ్చేదని, ఇప్పుడు చాలామంది రోగులను 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేయవచ్చునని తెలిపారు. రొమ్ము క్యాన్సర్లో ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ, యూరాలజీ క్యాన్సర్లలో సరికొత్త మార్పులు , కోలోరెక్టల్ క్యాన్సర్లలో ఖచ్చితత్వం, ఛాతి క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో కొత్త యుగం, రోగులకు కలిగే ప్రధాన ప్రయోజనాలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీకాంత్ దూడ, ఖమ్మం మార్కెటింగ్ మేనేజర్ బాలరాజు పాల్గొన్నారు.

# యువ సంగ్రామ సదస్సుకు తరలిరండి..!

* బీఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం మాజీ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి : సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే "యువ సంగ్రామ సదస్సు" కు యువత భారీ సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం మాజీ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఎన్నికల హామీల పేరుతో మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. యూత్ డిక్లరేషన్" పేరుతో నిరుద్యోగ భృతి, ప్రతి ఏడాది భారీ స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఉద్యోగ క్యాలెండర్, ఖాళీ పోస్టుల భర్తీ, ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, స్టార్టప్‌లకు ప్రోత్సాహం, పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ వంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో అందడం లేదని, నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో ఉందన్నారు.అదేవిధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గృహ జ్యోతి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ డిక్లరేషన్‌లలో ఇచ్చిన హామీలు, చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, కార్మికుల సంక్షేమానికి ప్రకటించిన పథకాల అమలులో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మహిళల నుంచి అన్నదాతల వరకు, విద్యార్థుల నుంచి నిరుద్యోగ యువత వరకు ఏ ఒక్క వర్గానికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న విధానాలు ప్రజా వ్యతిరేకంగా మారాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. జూలై 18న సరూర్‌నగర్‌లో జరిగే యువ సంగ్రామ సదస్సులో యువత భారీ ఎత్తున పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. యువజన సభకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని, అలాంటి ప్రయత్నాలను నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఎదుర్కొని సభను విజయవంతం చేయాలని పైళ్ల ప్రభాకర్ రెడ్డి కోరారు.

# మహిళల హాస్టళ్లతో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 14వ వార్డులోని కౌండిన్య నగర్, విశ్వకర్మ కాలనీ వాసులు, తమ కాలనీలో నిర్వహిస్తున్న ఒక మహిళ హాస్టల్ వల్ల స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ కు శుక్రవారం మహిళలు వినతిపత్రం సమర్పించారు. ప్రతిరోజు రాత్రి వేళల్లో అధిక రాకపోకలు, ద్విచక్ర వాహనాలపై వేగంగా సంచరించడం, బహిరంగ ప్రదేశాల్లో గుంపులుగా చేరడం వంటి అంశాల వల్ల మహిళలు, వృద్ధులు మరియు స్థానిక కుటుంబాలు అసౌకర్యానికి గురవుతున్నాయని ఆరోపించారు. ఈ పరిస్థితులపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను పరిశీలించాలని విన్నవించారు. 14వ వార్డు కౌండిన్య నగర్, విశ్వకర్మ కాలనీ వాసులు, తమ కాలనీలో శాంతి, భద్రతలు, ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితుల్లో కూరగాయల సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి

* జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : కలెక్టరేట్ మిని మీటింగ్ హాలులో శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి మండల స్పెషల్ అదికారులతో, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులతో ఎల్ ని నో ఎఫెక్ట్ వలన జిల్లాలో వరి సాగు కు ప్రత్యన్మాయ పంటలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం-2026లో ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయిన నేపథ్యంలో వ్యవసాయ సాగులో ప్రయోజనకర పద్ధతులను, పంట మార్పిడి విధానాలను రైతులకు వివరించి లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాల్లో సాగవుతున్న పంటలపై మండలాల వారీగా రివ్యూ నిర్వహించారు. జిల్లాలో 50 శాతం వరకు వేరే పంటలు సాగు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు జిల్లాల వారీగా విత్తనాల నిల్వలు, పంపిణీపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. మార్చి నెల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో తక్కువ వర్షపాతం మాత్రమే నమోదైనందున, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు తమ బోరు బావుల్లో అందుబాటులో ఉన్న నీటి సామర్థ్యాన్ని అంచనా వేసుకుని,అధిక నీరు అవసరమయ్యే పంటల విస్తీర్ణాన్ని తగ్గించి,కొద్ది రోజుల్లోనే కోతకు వచ్చే స్వల్పకాలిక కూరగాయల పంటలను సాగు చేయడం ఉత్తమమని సూచించారు. రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేసి రైతులు విత్తనాలు సద్వినియోగం చేసుకొని అదనపు ఆదాయం పొందే విధంగా కూరగాయల సాగును చేపట్టాలని కోరారు. శాస్త్రీయ సూచనల మేరకు వినియోగించడం ద్వారా పంటల దిగుబడి, నాణ్యత మెరుగుపడుతుందని వివరించారు.వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని,నీటిని ప్రతి చుక్కను పొదుపుగా వినియోగిస్తూ తక్కువ వ్యవధిలో అధిక ఆదాయం అందించే కూరగాయల సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. విధులలో అలసత్వం వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమీక్షలో డిప్యూటీ కలెక్టర్లు సాత్విక్, కృతిక, జడ్పీ సీఈవో శోభారాణి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ, ఉద్యానవన శాఖ అధికారి , సంబంధిత శాఖల అధికారులు,మండల స్పెషల్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ పాఠశాలలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

* జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : కేజీబీవీ పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో ఎడ్యుకేషన్ & వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా స్కూల్స్, మెడికల్ కళాశాల భవనాల నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ప్రస్తుతం పనులు ఏ దశలో ఉన్నాయో, ఇప్పటివరకు ఎంత మేరకు పూర్తి అయ్యాయో, మిగిలిన పనులను పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతుందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం నాబార్డ్ నిధులతో జిల్లాలోని *కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు)*లో చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. జిల్లాలో ఎన్ని కేజీబీవీ పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయి, ఆయా పాఠశాలల్లో ఏయే నిర్మాణ, అభివృద్ధి పనులు చేపట్టారు, వాటిని ఎప్పుడు ప్రారంభించారు, ఇంకా ఎంత మేర పనులు మిగిలి ఉన్నాయి, పూర్తి చేయడానికి ఎన్ని రోజులు పడుతుందనే వివరాలను పీపీటీ ద్వారా అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఎడ్యుకేషన్ & వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారి శివకుమార్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నీట్'లో ఎస్ ఆర్ విద్యార్థికి ఆలిండియా 9వ ర్యాంకు

* నల్గొండ బ్రాంచ్ లో 16 మందికి గాను 12 మందికి ఎంబిబిఎస్ సీట్లు..



ప్రజాస్ఫూర్తి , నల్గొండ : దేశవ్యాప్తంగా గురువారం విడుదలైన నీట్ 2026 ఫలితాల్లో ఎస్ ఆర్ విద్యాసంస్థలు మరోసారి ప్రతిభ చాటాయి. ఆ సంస్థ విద్యార్థి వీరయ్య సహ్యా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 9వ ర్యాంకు సాధించి రాష్ట్రాము తో పాటు దేశానికి గర్వ కారణము గా నిలిచాడు. 720 మార్కులకు గాను 705 మార్కులు సాధించి ఈ ఘనతను అందు కున్నట్లు ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వర దారెడ్డి తెలిపారు. అదేవిధంగా నల్గొండ పట్టణంలోని రామగిరి బ్రాంచ్ ఎస్ఆర్ కాలేజీలో నీట్ లాంగ్ టర్మ్ 16 మంది విద్యార్థిని విద్యార్థులకు గాను 12 మందికి ఎంబిబిఎస్ ర్యాంక్ లు సాధించారు.ఈ సందర్భంగా నల్గొండ ఎస్ ఆర్ కాలేజ్ జోనల్ ఇంచార్జ్ దోనల శ్రీనివాస్ రెడ్డి ఎంబిబిఎస్ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థిని , విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ప్రణాళికాబద్ధమైన శిక్షణ, అధ్యాపకుల నిరంతర మార్గదర్శకత్వం, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు.

# మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా అడహాక్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



హబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా నూతన అడ్హాక్ కమిటీని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూ జె ఐ) తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్ రజ్జు భయ్యా జిల్లాలలోని మండల, గ్రామీణ విలేకరుల సమక్షంలో, సభ్యులందరి అంగీకారంతో సీనియర్ పాత్రికేయులు. అనుభవజ్ఞులైన హనుమాండ్ల రామకృష్ణ రెడ్డిని జిల్లా అడ్హక్ కమిటీ కన్వీనర్ గా ప్రకటించారు. గురువారం రాత్రి మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ వివేకానంద బీఈడీ కళాశాల ప్రాంగణంలో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్ రజ్జు భయ్యా మాట్లాడుతూ, జర్నలిజం అనేది కేవలం వార్తలను చేరవేసే వృత్తి మాత్రమే కాదని, ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా సమాజానికి దిశానిర్దేశం చేసే బాధ్యతాయుతమైన సేవ అని అన్నారు.నిజాన్ని వెలికితీయడం, సమాజ ప్రయోజనాలను కాపాడడం, ప్రజల గొంతుకగా నిలవడం అనేవి జర్నలిస్టు యొక్క ప్రత్యేక బాధ్యతలు. అందుకే ప్రతి జర్నలిస్టు నిరంతర అధ్యయనం, సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలి" అని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంత విలేకరుల సంక్షేమం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ,ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు, సంక్షేమ పథకాల అమలు కోసం వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా నిరంతరం ప్రభుత్వంతో, యాజమాన్యాలతో సమన్వయం చేస్తూ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరిగే దాడులను చట్టపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.అనంతరం మహబూబాబాద్ జిల్లా నూతన అడ్హాక్ కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు.కన్వీనర్ గా హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, సంఘటన కార్యదర్శి అంబాల కుమారస్వామి, సంయుక్త కన్వీనర్లుగా పల్లె శ్రీనివాస్, బండ రాజ్ కుమార్, రాచగొల్ల సత్యనారాయణ,తోకల రామచంద్రు,కోకన్వీనర్లు: కొండి సాయి కిరణ్, మురుదొడ్డి కార్తీక్, దొంత పురుషోత్తం, హెచ్. ప్రవీణ్, శివరామకృష్ణ, తక్కెళ్లపల్లి శ్రీనివాస్,కమిటీ సభ్యులు శ్రీరామ్ ప్రసాద్, వెంకట్రాం నరసయ్య, రాపోలు శ్రీనివాస్, కొప్పు సత్యనారాయణ, తప్పెట్ల రాజు, మిట్టగడుపుల మహేందర్, వాణి, సతీష్, యాకయ్య, మధు, అంగోత్ లక్ష్మణ్, గొర్రె భరత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవచ్చు

* జిల్లా న్యాయ సేవా సంస్థ ఖమ్మం కార్యదర్శి పి. దేవి మనసా




ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవచ్చని జిల్లా న్యాయ సేవా సంస్థ ఖమ్మం కార్యదర్శి పి. దేవి మనసా అన్నారు. దానవాయిగూడెంలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాల , జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా "విద్య హక్కు - విద్యార్థుల బాధ్యతలు" అంశంపై మాట్లాడుతూ పిల్లలకు ఉచిత , నిర్బంధ విద్య హక్కు చట్టం, 2009 గురించి వివరించారు. విద్య ప్రతి చిన్నారి హక్కు అని తెలిపారు. విద్య యొక్క ప్రాముఖ్యత, నిర్బంధ విద్య, మొదటి తరం విద్యార్థులకు ప్రేరణ, తల్లిదండ్రుల పాత్ర, రెసిడెన్షియల్ పాఠశాలల్లో యోగా, విద్యార్థుల బాధ్యతలు , రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, వార్డెన్లు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శనివారం హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'యువ సంగ్రామ సభ'కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, బీఆర్ఎస్ శుక్రవారం హైకోర్టును ఆశ్రయించింది. లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సభ నిర్వహించాలని స్పష్టం చేస్తూ అనుమతించింది. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ సభను నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రియాంక గాంధీ ప్రకటించిన 'యూత్ డిక్లరేషన్' అమలు, నిరుద్యోగ సమస్య,




ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం వంటి అంశాలను ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. కోర్టులో విచారణ సందర్భంగా, ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం శాంతిభద్రతల సమస్యలు తలెత్తవచ్చని, పార్కింగ్ సౌకర్యం కూడా సరిగా లేదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, 17 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నా ఎందుకు నిర్ణయం తీసుకోలేదని అధికారులను ప్రశ్నించింది. చివరికు, రోడ్లను దిగ్బంధించడం లేదా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా సభను శాంతియుతంగా నిర్వహించాలని బీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

సినిమా



# టాలీవుడ్‌పై రకుల్ పొగడ్తలు.. అందుకేనా?

టాలీవుడ్‌తో పాటు తెలుగు స్టార్ హీరోలపై రకుల్ ప్రీత్ సింగ్ పొగడ్తలు కురిపిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలుగు సినీ పరిశ్రమతో పాటు ఇక్కడి హీరోలను తెగ పొగిడేసింది. టాలీవుడ్‌లో అసూయ, పోటీతత్వం అస్సలు కనిపించవని అన్నది. టాలీవుడ్‌లోని నటీనటులు, దర్శకులతో పాటు ఇతర సాంకేతిక నిపుణుల మధ్య చక్కటి యూనిటీ ఉంటుందని, అందరూ ఒకే మాట మీద నిలబడతారని చెప్పింది. బాలీవుడ్‌తో పాటు మిగిలిన ఇండస్ట్రీలలో తాను ఆ ఐకమత్యాన్ని చూడలేదని అన్నది. బాలీవుడ్, కోలీవుడ్‌తో పోలిస్తే టాలీవుడ్ బెస్ట్ అని, తెలుగు ఇండస్ట్రీకి ఏది సాటి రాదని చెప్పుకొచ్చింది. టాలీవుడ్ స్టార్ హీరోలంతా యూనిటీగా ఉంటారని చెప్పింది. కాగా ఈ బ్యూటీ టాలీవుడ్ సిల్వర్ స్క్రీన్‌పై కనిపించి ఐదేళ్లు దాటిపోయింది. ఆఫర్ల కోసమే టాలీవుడ్‌పై పొగడ్తలు కురిపిస్తుందని నెటిజన్లు అంటున్నారు. బాలీవుడ్‌లో ఈ అమ్మడి కెరీర్ క్లోజ్ అవగా తిరిగి టాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇవ్వాలని ప్లాన్ చేస్తోన్నట్లు వార్తలొస్తున్నాయి.



# ఫొటోగ్రాఫర్‌గా తమన్నా..

సౌత్ స్టార్ హీరోయిన్లు త్రిష, తమన్నా స్నేహం పాతదే అయినా ఖుష్బూ కూతురు అవంతిక పెళ్లి వేడుకలో వీరి బంధం మరోసారి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. తన స్నేహితురాలు త్రిష కోసం తమన్నా ఫొటోగ్రాఫర్‌గా మారిపోయింది. ఈ ఫొటోలో త్రిష, తమన్నాతో పాటు జయం రవి భార్య ఆర్తి కూడా కనిపించింది. సరదాగా చెన్నై క్వీన్ ఆశీర్వాదం తీసుకుంటున్నట్లుగా ఆర్తి రవి ఫొటోకు ఫోజిచ్చింది. వారిద్దరి ఫొటోను ఫోన్‌లో తీస్తూ తమన్నా కూడా కనిపించడంతో ఈ ఫొటో నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా ఈ పెళ్లి వేడుకల తాలూకు కొత్త ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోన్నాయి. ఇదిలా ఉండగా త్రిష తన లైఫ్‌లో స్పెషల్ పర్సన్ అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తమన్నా చెప్పింది కూడా. అలాగే మిల్కీ బ్యూటీని తన కుటుంబంలో ఓ సభ్యురాలిగానే భావిస్తానంటూ త్రిష చాలాసార్లు చెప్పిన విషయం విదితమే.

# మౌనీ మళ్లీ ప్రేమ.. నెటిజన్ల ట్రోల్!

భర్త సూరజ్ నంబియార్ నుంచి ఇటీవలే విడాకులు తీసుకుంది బాలీవుడ్ హాట్ బ్యూటీ మౌనీరాయ్. నాలుగేళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలికింది. రెండు నెలలు తిరగకముందే మళ్లీ ప్రేమలో పడినట్లు సోషల్ మీడియాలో పుకార్లు షికారు చేస్తున్నారు. ప్రముఖ టీవీ నటుడు అర్జున్ బిజ్లానీతో డేటింగ్ చేస్తోన్నట్లు వార్తలు వస్తున్నాయి. వీరిద్దరూ కలిసి రెస్టారెంట్లు, పార్టీలకు వెళ్లిన కొన్ని ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ ఫొటోల్లో అర్జున్‌తో మౌనీరాయ్ చాలా క్లోజ్‌గా కనిపించింది. దీంతో నెటిజన్లు ఈ బ్యూటీని ట్రోల్ చేస్తున్నారు. కాగా ఈ డేటింగ్ రూమర్లపై అర్జున్ బిజ్లానీ రియాక్ట్ అయ్యారు. మౌనీరాయ్ నాకు స్నేహితురాలేనని, వ్యూస్ కోసం ఆ ఫ్రెండ్‌షిప్‌ను ప్రేమగా మార్చొద్దని అన్నారు. మేం పదిహేనేళ్లుగా స్నేహితులుగానే కొనసాగుతున్నామని.. ఇకపై కూడా అలాగే ఉంటామని సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్ అవుతోంది.



# జాన్వీ కోలీవుడ్ ఎంట్రీ?

కోలీవుడ్‌లో ఓ రేర్ కాంబో సెట్టయినట్లు ప్రచారం జరుగుతోంది. సాయి పల్లవి, జాన్వీకపూర్, రుక్మిణి వసంత్‌తో పాటు కయదు లోహర్ కలిసి ఓ సినిమా చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తోన్న 30వ సినిమాలో ఈ నలుగురు కథానాయికలుగా ఫైనల్ అయ్యారట. ఇందుకు సంబంధించిన కొన్ని ఫొటోలు ట్విట్టర్‌లో చక్కర్లు కొడుతోన్నాయి. రాఘవేంద్ర ప్రొడక్షన్స్ పేరుతో కూడా ట్విట్టర్ పేజీలో ఈ పోస్టులు కనిపించాయి. లారెన్స్‌కు చెందిన నిర్మాణ సంస్థ పేరు అదే కావడంతో ఈ న్యూస్ నిజమేనని అంతా అనుకుంటున్నారు. ఈ సినిమాతోనే జాన్వీ కోలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు ఈ పోస్టులలో కనిపించింది. అయితే లారెన్స్ ప్రొడక్షన్ హౌజ్ పేరుతో కావాలనే ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి ఫొటోలను వైరల్ చేస్తోన్నారని నెటిజన్లు అంటున్నారు. ఈ రూమర్లపై లారెన్స్ రియాక్ట్ అయితేనే నిజానిజాలు బయటపడతాయని పేర్కొంటున్నారు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.